Regd No. M. 3810

To Let

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కను ● స్వభాను కార్తిక బ. ౬ ● గురువారము ● సంచిక ౫౮

లెబెనానులో ఫ్రెంచి అధికారులపై తిరుగుబాటు

లెబనాను ప్రభుత్వపు అధ్యక్షుడును మంత్రులను [illegible] నవంబరు ౧౧ తేదీన లెబనాను ప్రధాననగరమగు బేరూటులో జనులు ఉత్సవముజరిపిరి. ఫ్రెంచిసేనలు వీధులలో తిరుగసాగినవి. లెబనాను అధ్యక్షుడు [illegible] మిలిటరీకాపలావల్ల [illegible] ఫ్రెంచిఅధికారులు సూచనచేయలేదు. నవంబరు ౧౧ తేదీ ఉదయము ఆ లెబనాను అధ్యక్షుని [illegible] మంత్రులతో ఒక్కరిని తప్ప తక్కిన వారలందరిని అరెస్టుచేసి [illegible]. ఈ అరెస్టులను జరుపుటలో ఫ్రెంచి సైనికులు [illegible]. బేరూటునగరములో ఫ్రెంచి సైనికులు తప్ప [illegible] వీధులలో తిరుగరాదని ఫ్రెంచి అధికారులు ఆజ్ఞ చేసిరి.

అధికారమువంతయు ఫ్రెంచి మిలిటరీవారు స్వీకరించిరి. వీధులలో జనులు అల్లరులను చేసిరి, నవంబరు ౧౧ తేదీన [illegible] అరెస్టులనుగురించి ఆగ్రహము [illegible] ఫ్రెంచి మిలిటరీవారలు వచ్చి ఆగుంపులపై తుపాకులను ప్రేల్చిరి. అనేకులు [illegible] [illegible]

పరిస్థితి శాంతించిన సూచన

లెబనానులో పరిస్థితి శాంతించినట్లు బేరూటు నుంచి వస్తున్న వార్తలు తెలియజేస్తున్నవి.

ఉత్తరాఫ్రికాలోని మిత్రరాజ్య కార్యాలయం నుంచి రాయిటర్ (ప్రత్యేకవిలేఖరి) ఈక్రింది ముఖ్యాంశాలను తెలియజేస్తున్నాడు:

లెబనానులో జనరల్ కాట్రూ రెండుముఖ్య కర్తవ్యములను నెరవేర్చవలసి వుంటుంది. జనరల్ కాట్రూ సాధ్యమైనంత త్వరలో లెబనానులో శాంతిభద్రతలను నెలకొల్ప వలసి వుంటుంది. ఫ్రెంచివారిదృష్టికి అనుగుణ్యంగా రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించవలసి వుంటుంది. లెబనీస్ ప్రజలకు సంతృప్తికరమైన స్వాతంత్ర్యాన్ని ఇస్తామని జనరల్ కాట్రూ నచ్చచెప్పడం కూడా అవసరం.

అరెస్టుమాట అబద్ధమట

ప్రధాని సవరణచేసిన రాజ్యాంగానికి అనుకూలంగా వోట్లుఇచ్చారనే కారణంచేత రహాముది లెబనీస్ డిప్యూటీలను అరెస్టు చేసినమాట అబద్ధమని ఫ్రెంచిఅధికారులు ఒక ప్రకటనచేశారు. జనరల్ కాట్రూ బేరూట్ చేరడంతో పరిస్థితి శాంతించవచ్చు [illegible]

[illegible]

అమెరికాకూడా జోక్యం కలిగించుకోవచ్చు

[illegible]

ఇటలీ యుద్ధరంగం

[illegible]

ఫ్రెంచిసేనాని ప్రకటన

[illegible]

స్వతంత్ర ప్రభుత్వం

[illegible]

హె.ఘ.వ. నిజాంప్రభుత్వ ప్రచురణశాఖ

౧౧-౨-౧౩౫౩ఫ. ప్రకటన

[illegible]

జామ ఉస్మానియా విద్యార్థులకు బస్సుల ఏర్పాటు

[illegible]

యుద్ధ విశేషాలు

[illegible]

ఆంధ్ర విశ్వ విద్యాలయంలో నౌకల, విమానాల ఎంజినీరింగు విద్య

ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు నౌకల, విమానముల యంజనీరింగువిద్యను ప్రవేశపెట్టుటకు నిశ్చయించినారు. నౌకల విమానముల కమిటీ యొకటి అప్పుడే స్థాపించబడినది. ఆకమిటీయొక్క మొదటి సమావేశము ఇక్కడ నేడు బెనారెస్ హిందూ విశ్వవిద్యాలయముయొక్క యంజనీరింగు కళాశాల ప్రిన్సిపాలుగారి అధ్యక్షతయందు జరిగినది.

బురకచర్ల

(ఒ.వి.) ౧౦డిసె౪౩

బురకచర్ల తాలూకా (సూర్యాపేట)లోనిది, ఈ గ్రామ దేశముఖుగారగు దామిడి వెంకటరెడ్డిగారు సుమారు ౬-౩ సంవత్సరముల నుండి [illegible] [illegible]

మిర్యాలగూడెము

[illegible]

ఆంధ్రమహాసభ నగరసంఘము

[illegible] గృహమందు పైసభ సమావేశము జరుగును. అందులో జిల్లాకమిటీ నియమావళి విషయము చర్చించబడును. కావున సభ్యులందరు విచ్చేయ ప్రార్థన.

బొజ్జం నర్సింలు,
కార్యదర్శి.

బ్రిటిషు తంత్రాలపై జిన్నాగారి ఖండన

న్యూఢిల్లీ, నవంబరు [illegible]

అఖిలభారత ముస్లింలీగు కౌన్సిలు [illegible] జిన్నాగారు [illegible] భారతదేశంలో సంయుక్త కేంద్రప్రభుత్వం వుండాలనే అభిప్రాయం కలుగచేయ్యడానికి ప్రభుత్వం [illegible] బ్రిటిషు పరిపాలకులు టోరీపార్టీవారు భారతదేశాన్ని తమపంజానుండి జారిపోకుండా చూచుకోవాలని పట్టుదలతో యున్నట్లు బోధపడుచున్నది.

[illegible]

తీర్మానంలోని, స్వామి దయానందగారి [illegible] ప్రకాశ్ గ్రంథంలో ముస్లిములకు [illegible] భాగాలను నిషేధించాలని [illegible] తీర్మానాలు చేశారు,

ఖాకసర్ సంఘాలతో ముస్లింలీగు సభ్యులు సంబంధం పెట్టుకోకూడదని [illegible] తీర్మానంలో హెచ్చరించబడినది.

రేపు కౌన్సిలులో బెంగాలు ప్రధానమంత్రి నజీముద్దీన్ గారు ఉపన్యసిస్తారు.

ఇండోసిలోన్ ఎక్స్‌ప్రెస్ బండికి ప్రమాదము

౩౦ మంది మరణము ౧౦౦ మందికి గాయములు

[illegible]

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర కార్తీక బ॥ ౬ గురువారము

"హైదరాబాదు విద్యామహాసభ"

గడచిన ముప్పది సంవత్సరముల కాలములో, ప్రభుత్వాధికారుల ఆదరాభిమానములతో వర్ధిల్లుచున్న పై పేరుగల సంస్థయొక్క పదునేనవ సమావేశము పూర్వము సూబేదారుగానుండి, తరువాత కొంతకాలము పాయిగాహ కార్యనిర్వాహక సంఘముయొక్క అధ్యక్షులుగా పనిచేసి, ఇటీవల దీనినుండియు విశ్రాంతిగొనిన నవాబ్ గులాం అహమదుఖాన్ సా॥ గారి యధ్యక్షత క్రింద ౩౦ వ తారీఖునుండి నిజామాబాదు పురమున జరిగినది.

ఇదివరకు జరిగిన ౧౪ సమావేశములలో దాదాపుగా అన్నియు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి ఉన్నతాధికారుల యధ్యక్షతతో కూడినవి. అట్టివారిలో ప్రభుత్వ కార్యదర్శులు, హైకోర్టు న్యాయమూర్తులు, మతశాఖాధ్యక్షులు, మున్నగువారు ఉండిరి. రెండుమారులు మాత్రము, అధికారేతరులగు మహాశయులు అధ్యక్షపదవినందియుండిరి, అట్టి యధ్యక్షులలో నొకరు నవాబ్ కమాల్‌యార్ జంగు బహదరు గారు, రెండవవారు నవాబ్ జహీర్ యార్ జంగు బహదరు గారు, వీ రిరువురును రాష్ట్రములోని గొప్ప ఎస్టేట్లకు యజమానులు; కనుక ధనవంతులును, అధికారధూర్వహులును నై యుండిరని వేరుగా చెప్పవలసిన పనిలేదు. సమావేశములలో పాల్గొనుచుండువారుకూడ ప్రభుత్వమువారి వివిధశాఖలలో గొప్ప పదవుల నలంకరించియున్న పెద్దవారు. అట్టివారే తరుచుగా ఉపన్యాసములు చేయుచుండుటయు, తీర్మానముల ప్రతిపాదించుట, ఆమోదించుట, బలపరచుట మొదలగు కార్యముల నిర్వహించుచుండుటయు జరుగుచుండినది. ప్రజాపక్షమువారెవరైన నెప్పుడైన ఈసమావేశములలో పాల్గొనినచో, వారిసంఖ్య అత్యల్పముగా నుండెను. పైకారణములనుబట్టి, ఈ సంస్థయొక్క సమావేశములందు మనరాష్ట్రపు విద్యాసమస్యలు బాగుగా చర్చించబడుట లేదనియు, పరిస్థితులనుబట్టి ఈ సంస్థయొక్క యాజమాన్యమున మన విద్యాసమస్యలు విమర్శనా పూర్వకముగా పరిష్కరింపబడుటకు వీలుండదనియు, యధార్థమగు ప్రజాభిప్రాయములను వెల్లడించుటకు వేరొక విద్యామహాసభ కావలెననియు, కొందరు ప్రజానాయకులకు నేటికి దాదాపు ౧౫ సంవత్సరముల క్రింద స్ఫురించినందున, నిజాం రాష్ట్ర ప్రజాపక్షవిద్యామహాసభయను నది అస్తిత్వమునకు వచ్చియుండెను. ఈ రెండవ సంస్థయొక్క సమావేశములు నేటికి, నగరములోను జిల్లాలోను, నాల్గుమారులు జరిగి, శక్తికొలది తమకర్తవ్యమును నిర్వహించియున్నవి.

నిజామాబాదులో నిటీవలజరిగిన "హైదరాబాదు విద్యామహాసభ"లో, అధ్యక్ష మహాశయులవలన జదువబడిన యుపన్యాసమునందు విద్యా విషయములేకాక అనేక ఇతరాంశములును స్పృశించబడినవి. భారత ప్రభుత్వ విద్యాధికారియగు సార్జెంటు గారి యుద్ధానంతర జాతీయవిద్యావిధానము కొంత విపులముగా సూచింపబడినది. మనరాష్ట్రములో పరిశ్రమల అభివృద్ధికిని, పరిశోధనలకును ఉపయోగకరములగు కొన్ని ధాతువులను గురించిన సమాచారములు తెలుపబడినవి. మొత్తముమీద ఆలోచించబడిన పక్షమున, ప్రధానములును మనరాష్ట్రమునకు వర్తించునవియు నగు విద్యాసమస్యలచర్చ చాలతక్కువగానున్నదనియు, ఉన్నవానిలో నైనను విమర్శనాదృష్టి ఎక్కువగా వ్యక్తముకాలేదనియు చెప్పవలసి వచ్చుచున్నది.

పూజనీయులగు అధ్యక్షమహాశయులు ఇంజనీయరింగు, వాణిజ్యశిక్షణము, వైద్యవిద్య, రసాయనశాస్త్రము, వ్యవసాయవిద్య, న్యాయశాస్త్ర (ఖానూను) విద్య, పారిశ్రామికవిద్య, శారీరకశిక్షణము, జనసామాన్యముయొక్కవిద్య, నిర్బంధ ప్రారంభవిద్య, వయోజనవిద్య, మాధ్యమికోన్నతవిద్య, విశ్వవిద్యాలయశిక్షణము మున్నగువాని గూర్చి ప్రత్యేకముగా కొంత చెప్పిరి. సారాంశమేమన, మన రాష్ట్రములోని విద్యాపరిస్థితులు తృప్తికరముగా లేవను నభిప్రాయమును వెల్లడించిరి. "హైదరాబాదువిద్యామహాసభ"వారు పేదవిద్యార్థులకు విద్యార్థివేతనముల నిచ్చుచుండుటను శ్లాఘించి, గత ముప్పదిసంవత్సరముల కాలములో పై సంస్థవారు దాదాపు లక్షరూపాయల నీ కార్యమున వ్యయపరచిన యంశము నుగ్గడించుచు, ప్రశంసయొనర్చిరి. నిజముగా అట్టిసేవ శ్లాఘనీయమేయని యొప్పుకొనవలయును.

అయినను, అంతమాత్రమున ఈ సంస్థకర్తవ్యము పూర్తికాజాలదని విషయమును విమర్శనాపూర్వకముగా నాలోచించిన వారికి బోధపడగలదు. యథార్థమేమనగా, ఈమహాసభ, విద్యాభివృద్ధినిసంఘము (అంజుమనె తరక్కీ తాలీం) అను సంస్థలో చందాదారులుగా ప్రవేశించియున్న సభ్యులసమావేశమని చెప్పదగునుకాని నిజాంరాష్ట్రములోని ప్రజాభిప్రాయమును నిర్మించి ప్రకటించునట్టి సమావేశమని చెప్పుట సమంజసముకాదని మా విశ్వాసము ఈవిషయమును చర్చించి సిద్ధాంతీకరించుట కిది సందర్భముకాదనుకొని వివరములను మానుకొనుచున్నాము.

ప్రజాసామాన్యముయొక్క విద్య యనుశీర్షిక క్రింద అధ్యక్ష మహాశయులు చాల న్యాయముగా నిట్లు సెలవిచ్చియున్నారు:—

"ప్రారంభ విద్యావిషయమున ఇప్పు డవలంబించబడుచున్న విధానము మనస్థితులకు బొత్తిగా తగియుండలేదు. ఈ విధానము మన గ్రామ జీవనమునకు ఎంతమాత్రము అనుకూలముగాలేదు. (ఇట్టిచదువు) చదివిన తరువాత వ్రాత చదువు యొక్క క్రమము స్థిరముగానుండదు. కనుక బాలురునేర్చుకొనిన యాకొంచెము పూర్తిగా మరచిపోయెదరు. ఇది నే నెరిగిన సంగతి."

శ్రీవారు సెలవిచ్చినమాట నిజము, ఇప్పటి కాలమున ప్రభుత్వవిద్యాశాఖవారు గ్రామజనులకు ప్రసాదించుచున్న ప్రారంభవిద్య గ్రామావసరములకు పనికివచ్చుటలేదు. దీనికంటె పూర్వము పల్లెటూళ్లలో పంతుళ్లు చెప్పుచుండిన బడిచదువే అచ్చటి అన్నిపనుల వారికి, అన్ని వృత్తులవారికి అక్కరకు వచ్చునదిగా నుండెనని మాయభిప్రాయము. ప్రారంభ విద్య — ముఖ్యముగా గ్రామములలో చెప్పబడునది — చాలవరకు సంస్కరించ దగినదిగా నున్నదనుమాట మాకుఅనుభవైకవేద్యము.

అధ్యక్ష మహాశయులు వక్కాణించిన మరియొక సంగతి చాలముఖ్యమైనది. అదేదనగా:—

"ఉచితమును నిర్బంధమును నగు ప్రారంభవిద్య ప్రవేశపెట్టనిది ఏదేశమును వృద్ధికాంచజాలదు. కనుక బాలురకును, బాలికలకును ప్రారంభవిద్య నిర్ణీతమగు వయస్సు వచ్చువరకు, ఉచితముగాను, నిర్బంధముగాను నేర్పవలసియుండును."

ఈ విషయమును గురించి రాష్ట్ర ప్రజలలో నెవరికిని భేదాభిప్రాయ ముండజాలదు. కాని ఏకారణముననో, ప్రభుత్వమువారు, గడచిన ౨౦ సంవత్సరములనుండి దీనిని గురించిన ప్రజాభిప్రాయమును నిరాదరించుచున్నారు. ప్రభుత్వమువారి గొప్ప విద్యాధికారి యొకరు సుమారు (౨౦) సంవత్సరముల క్రింద ఈవిషయమున వివరములను తెలిసికొని వచ్చుటకై మైసూరు సంస్థానమునకు పంపబడియుండిరి. వారు సాధనముల సంగ్రహించి తమ నివేదిక నర్పించిరి. తరువాత రెండుమారులు, మన శాసనసభలో, నిర్బంధ ప్రారంభ విద్యావిషయిక శాసనపుచిత్తు ప్రవేశపెట్టబడెను. నాటినుండి నేటివరకు వాటిగతి ఏమైనదో తెలియలేదు. మరియొకసారి ప్రభుత్వ విద్యాశాఖవారే యొక చిత్తుశాసనము సిద్ధపరచి శాసనసభ కంపిరని వినికిడి. అదేమైనదో తెలియరాదు. ఒకటి రెండుమారులు ప్రభుత్వ ప్రకటనలలో "నిర్బంధ ప్రారంభవిద్యా పద్ధతి రాజ్యములోని కొన్ని ముఖ్యకేంద్రములలో ప్రవేశపెట్టవలయునను నంశము ఆలోచనలోనున్నది." యని వచ్చియుండెను. మ. ఘ. వ. నిజాంప్రభువర్యులును కొన్ని వత్సరముల క్రిందట నట్టి యాజ్ఞనే తమ మహోపన్యాసములో ప్రతిపాదించి యుండిరి: కాని ఈ విషయమున ఫలితము ఇంతవరకును తేలలేదు. ఎప్పుడు తేలునో తెలియదు!

అధ్యక్ష మహాశయులు, వారు సెలవిచ్చినట్లు విద్యా విషయములందు తద్‌జ్ఞులు కాకపోయినను, దేశీయుల యవసరమును — ముఖ్యముగా గ్రామవాసుల యావశ్యకతలను — గ్రహించి, వారి విద్యాసమస్యలయెడ తమ సానుభూతిని చూపినందులకు వంద్యులు.

మహాసభలో నంగీకరింపబడిన తీర్మానములను గురించి మరియొకసారి చర్చింతుము.

———

హైద్రాబాదు (దక్కన్)నగరములో సైన్సుల అకాడమీ యొక్క వార్షిక మహాసభ డిసెంబరు నెలలో జరుగనున్నది. ఆసభకు గాను సర్ సి. వి. రామన్. రైట్ ఆనరబిల్ యమ్. యస్. శ్రీనివాస శాస్త్రి, డాక్టరు జకీర్ హుసేన్, పండిత్ అమరనాథ్ ఝా, బీర్బల్ సహాని మున్నగువిద్యాధికులు రానున్నారు. మహాసభకు అధ్యక్షతవహించుటకు సర్ సి.వి. రామన్ గారు అంగీకరించినారు.

హైదరాబాదు (దక్కన్) నగరములో బాగే ఆమ్మాలో హైదరాబాదుపరిశ్రమల ప్రదర్శనము నకు మ. ఘ. వ. నిజాంప్రభువుగారు నవంబరు ౨౫ వ తేదిన ప్రారంభోత్సవము జరుపుటకు అనుగ్రహించినారు.

* *

మ. ఘ. వ. నిజాంప్రభుత్వము వారు యుద్ధానంతరము ముందుఏర్పాట్లు ఎట్లుండవలెనో ఆలోచించి నిర్ణయించుటకై విద్య, పరిశ్రమలు, ఆరోగ్యము మున్నగువిషయాలనుగురించి ఏర్పాటుచేసిన ఉపసంఘాలు పనులను ప్రారంభించినట్లు తెలియుచున్నది.

* *

హైదరాబాదు స్టాక్ ఎక్స్చేంజి ప్రారంభోత్సవము జరుపుటకై ఆహ్వానించబడిన సర్ పురుషోత్తం దాసు థాకూర్దాసు గారు బొంబాయినుండి నవంబరు ౧౩ తేది ఉదయం హైదరాబాదు నగరానికి చేరినారు. మ. ఘ. నిజాంప్రభుత్వపు ఆర్థికశాఖ మంత్రి గులాం మహమ్మదు గారు వారికి స్వాగతమిచ్చి తమ అతిథిగ నుండుటకై దోడ్కొని పోయినారు,

* *

అఖిలభారత క్షయరోగసంఘమువారు క్షయరోగమునుగురించి గ్రాడ్యుయేట్లకు విస్తరముగా విద్యనేర్పించుటకు ఏర్పాటుచేసినారు. తదనుసారముగా ఆవిద్యను ఈయేడు హైద్రాబాదు క్షయరోగసంఘము వారు నేర్పించుటకు వ్యవస్థజేసినారు ఉస్మానియా ఆస్పత్రిలోని ప్రసిద్ధులైన డాక్టరులందరు ఈవిద్య నేర్పుటకు తోడ్పడుచున్నారు. మదనపల్లిలోని క్షయరోగాశ్రమమునుండి డాక్టరు పి. వి. బెంజమిన్ గారున్ను కసౌలిలోని క్షయరోగాశ్రమమునుండి టి. జె. జోసఫ్ గారున్ను క్షయరోగమునుగురించి ఉపన్యాసాలిచ్చుటకువచ్చినారు వారు నవంబరు ౧౦ తేదిన "భారతదేశములో క్షయరోగ నివారణ ప్రచారము"నుగురించి ఒక ఉపన్యాసమిచ్చినారు,

* *

హైదరాబాదు హరిజనసేవకసంఘముయొక్క సమావేశమొకటి దాని అధ్యక్షుడైన రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి భవనమందుజరిగినది. ఆసమావేశంలో ౧౯౪౩ సెప్టెంబరు ౩౦ తేదిలో ముగియుసంవత్సరములో సంఘానికి రూ౧౦౦౦౦ నష్టమువచ్చినట్లు తెల్పబడినది. దీనికి కారణము హరిజన వసతిగృహములో నివాసుల సంఖ్య హెచ్చుటయు తిండివస్తువుల, బట్టలధర పెరుగుటయునని తెల్పబడినది. సభాసదులు చర్చలు జేసికొనిన తర్వాత సంఘముయొక్క ఆదాయమును వృద్ధిజేయుటకై హరిజనోద్ధరణాభిమానుల సమావేశము శీఘ్రముగా జరుపుటకు నిర్ణయమొనర్చబడినది.

* *

'అఖిల హైదరాబాదు విద్యార్థుల పరిషత్తు' యొక్క ప్రథమసమావేశము నవంబరు ౧౩ తేదిన హైదరాబాదు[దక్కన్]నగరములో సెయింట్ జార్జి గ్రామర్ స్కూలులో 'పయాం' పత్రిక యొక్క సంపాదకుడగు ఖాజీఅబ్దుల్ గఫార్ గారి అధ్యక్షతన ప్రారంభింపబడినది. ఈసభకు శ్రీమతి సరోజినీదేవి పంపిన సందేశములో విద్యార్థులు కేవలము తమచదువులతో మాత్రము తృప్తిపడక ప్రపంచచరిత్రలో జరుగు గొప్ప ఉద్యమాలలో వివేకయుతమైన శ్రద్ధచూపుటయు విద్యయే యగునని ప్రోత్సహించి విద్యార్థిపరిషత్తువారు దేశములోని తిండికరువును గురించి ఆలోచించసలుపుట బాగున్నదని మెచ్చుకొనినారు.

విద్యార్థి పతాకారోహణోత్సవమును జరిపిన పద్మజానాయుడుగారు విద్యార్థులు రాజకీయ చర్యలలో పాల్గొనరాదని హెచ్చరించిరి.

ఆహ్వానసంఘాధ్యక్షుడు తన ఉపన్యాసములో ఫాసిస్టులనణచుటకు విద్యార్థులుఅనుకూలురనియు ఇప్పుడు ఇండియా స్వాతంత్ర్యసాధనకై ముస్లింలీగు, కాంగ్రెసు కలియవలెననియు చెప్పెను. ఉస్మానియా విద్యాపీఠవిధానము గుమాస్తాలను తయారు చేయుటకు పనికివచ్చుచున్నదనిగాని మంచి దేశభక్తులను తయారుచేయుటకు తగినదిగ నుండలేదనిరి.

ఖాజీఅబ్దుల్ గఫార్ గారు తమఅధ్యక్షోపన్యాసములో విద్యార్థులు మతద్వేషములకును, దొంగనాయకులకును దాసులు కారాదనిరి. రాత్రి పాఠశాలలనుస్థాపించి వయోజనవిద్యను వ్యాపింపజేయుటకును, గ్రామజనోద్ధరణకును విద్యార్థులను వారు ప్రోత్సహించిరి. పిమ్మట రాజబహదర్ గౌడు గారు అఖిల హైదరాబాదు విద్యార్థుల సంఘముయొక్క వార్షికనివేదికను చదివిరి. ఔరంగాబాదు, నాందేడు, పర్భిణి, వరంగల్లు, ఖమ్మంమెట్టులనుండి వచ్చిన ప్రతినిధులు తమ స్థానిక సంఘముల వార్షికనివేదికలను చదివిరి. విద్యార్థులు అఖిల హైదరాబాదు విద్యార్థిసంఘములో సభ్యులుగ చేరవలెననియు, విద్యార్థులు సంఘములు నేర్పాటుచేసికొనుటకు విద్యాధికారులు అనుమతింపవలెననియు, ఉస్మానియా విద్యాపీఠపు పరీక్షలను సంవత్సరానికి రెండు పర్యాయములు జరుపవలెననియు, ప్రశస్తనిబంధనల పేరుతో ఉస్మానియావిద్యాపీఠపు విద్యార్థుల విషయమున ఏర్పాటుచేసిన నిర్బంధములను తొలగించవలెననియు తీర్మానములు చేయబడినవి.

బట్టలపై ధరలు తెలుపవలెను

డిసెంబరు ౧ తేదినుండి విక్రయించెడి బట్టలమీదను, నూలుమీదను వాటిధరలను తెలుపు చీటీలను బట్టలకంట్రోలు సంఘపు అధ్యక్షునిచే అంటింపచేయవలెనని ఆజ్ఞాపించబడినది.

———

శ్రీవిశ్వేశ్వర మహారాష్ట్ర భజనసమాజము యొక్క జనరలు మీటింగు సికింద్రాబాదు శ్రీవిశ్వేశ్వరదేవాలయములో శ్రీయుత అన్నం రామలింగంగారి అధ్యక్షత క్రింద, సమావేశమై సమాజము వారు స్వంతభవనము కట్టించి, పాఠశాల స్థాపింపగలందులకు ఈ క్రిందివారిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనడమైనది:—

అధ్యక్షులు శ్రీయుత అన్నంరామలింగం, ఉపాధ్యక్షులు శ్రీయుత వి.ఆర్. మయిందరుకరుగారు, సెక్రెటరి, శ్రీయుత బి.యస్. చోకరుగారు, సహాయసెక్రెటరి, శ్రీయుత బిక్షాజీరావుభనాతేగారు, కోశాధ్యక్షులు శ్రీయుత విఠల్ రావు గ్యాను సాహెబ్ గారు, మరి ౧౫ మంది సాధారణసభాసదులు.

* *

పాలేరుపట్టి ద్వితీయాంధ్ర మహాసభ

ఖమ్మం ౬-౧౧-౪౩

ఖమ్మంతాలూకా చెన్నారంగ్రామంలో అతి విశాలముగా నిర్మింపబడిన పెండాలునందు ౩వ తే సాయంత్రము ౪ గంటలకు శ్రీయుత వెలమాటి వెంకటకిషన్ రావుగారి అధ్యక్షతన పాలేరుపట్టి ద్వితీయాంధ్రమహాసభ ప్రథమసమావేశము ప్రారంభింపబడెను. ఈ మహాసభకు నూరుప్రదేశముల నుండి వచ్చిపాల్గొనిన ప్రముఖులు శ్రీయుతులు పోల్కంపల్లి వెంకటరామారావుగారు బి.ఏ.ఎల్.ఎల్.బి. (కరీంనగర్) యస్. రామనాథంగారు బి.ఏ. (వరంగల్) జమలాపురం కేశవరావుగారు స్వాగతకమిటీ అధ్యక్షులుగా నిర్ణయించినప్రకారము ౩ వ తేదిలో సమావేశము జరిగిన సందర్భముతో కొందరపనులచే శ్రీఆళ్వారుస్వామిగారు (సికింద్రాబాదు) కామ్రేడ్ ఇబ్రాహీమ్ గారు (హైద్రాబాదు) తిరిగివెళ్లినారు. మరియు ఖమ్మం, మధిర, యిల్లెందు, మానుకోట, వరంగల్ తాలూకాలనుండి సుమారు ౧౦౦ మంది ఆంధ్రమహాసభ ముఖ్యకార్యకర్తలు విచ్చేసియుండిరి. గతరెండుదినములనుండి అనుకోని తొలకరి వర్షమువలన వ్యవసాయపనిలో నిమగ్నులైన ప్రజలు యథేచ్ఛగా రాజాలక ౫౦౦ మంది మాత్రమే వచ్చిరి.

సమావేశము జాతీయగేయములతో ప్రారంభింపబడెను. ఆహ్వానసభాధ్యక్షులగు శ్రీయుత మండ్వ వెంకటరత్నయ్యగారు తమఉపన్యాసములో యీ మహాసభను, గానిర్ణయించుకొనిన ప్రకారము జరుపుకొనుటలో ప్రభుత్వమువారిచే కల్పించబడిన ఆటంకములు, తద్వారా సంభవించిన నష్టకష్టము లనుగురించి విపులముగాతెల్పుతూ సభాధ్యక్షులు వారిని అధ్యక్షపీఠమలంకరించి కార్యక్రమమును, ప్రారంభింప వలసినదిగా కోరిరి కరతాళధ్వనుల మధ్య శ్రీకిషన్ రావుగారు తమఅధ్యక్షోపన్యాసము నొసంగిరి. తదుపరి పోల్కంపల్లి వెంకటరామారావుగారు, జాతీయ, అంతర్జాతీయసమస్యలను, మరియు ప్రాంతీయసమస్యలనుగురించియు, ప్రస్తుతము దేశము నావరించుచున్న కరువు, కాటకములను గురించి, సుమారు౧గంటకాలము ఉపన్యసించుచు, రైతులు దేశభక్తియుత కర్తవ్యమగు అధికాహారోత్పత్తిని విరివిగా సాగించుచూ, దేశములోనికరవును నివారించుటద్వారాసోదరప్రజలను కాపాడుచూ దేశరక్షణను దిగ్విజయముగా సాగించవలయునని తమ సందేశము నొసంగిరి, తదుపరి శ్రీ రామనాథం, కేశవరావుగార్లు తమతమ సందేశములనొసంగిరి ఇంతటితో ప్రథమ సమావేశము సాయంత్రము, ౬ గంటలకు ముగించబడెను.

౪వ తేది మధ్యాహ్నము ౧౧ గంటలకు ద్వితీయ సమావేశము ఫ్యాసిస్టు వ్యతిరేక గీతములతో ప్రారంభింపబడెను. ఈసమావేశమునకు దాదాపు ౧౫౦౦ మంది ప్రజలు పాల్గొనిరి. ఇందులోవందలపైచిలుకు స్త్రీలు కలరు, ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారు, గతఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు, శ్రీయుత రావినారాయణరెడ్డిగార్లు సభకు రాజాలనందున యీసభ జయప్రదముగా జరగాలని కోరుతూ పంపిన సందేశములు కార్యదర్శిగారిచే చదువబడెను.

౧౫ ముఖ్యతీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి. ముఖ్యతీర్మానములనుగురించి శ్రీయుతులు, పోల్కంపల్లి వెంకటరామారావు జమలాపురం కేశవరావు, యస్.రామనాథం పి.వెంకటరమణయ్య, మండ్వ వెంకటరత్నయ్య, పైడిపల్లి హనుమయ్యగార్లు విపులముగా ఉపన్యాసములు నొసంగిరి. తదుపరి ఖమ్మం, మధిర కార్యకర్తలచే ఫ్యాసిస్టువ్యతిరేక విజ్ఞాన ప్రదర్శనములు అతి నైపుణ్యముగా ౨గంటలకాలము ప్రదర్శింపబడెను. తదుపరి మధిర కార్యకర్తలు కష్టజీవి బుర్రకథను వినిపించిరి. రాత్రి ౧౨గంటలతో పూర్తికార్యక్రమము సమాప్తమాయెను.

క్రైస్తవ యువకుని మోసము

(ఓ.వి.)

మహబూబాబాదు (మానుకోట తాలూకాలో) చేరిన కరవిలను గ్రామంలో కొంతకాలం నుంచి క్రైస్తవమత ప్రచారము చేయుచున్న క్రైస్తవుడొకడు మందులిస్తూ, మంత్రాలు జేస్తూ, మతాలు బోధిస్తూ రాత్రికాలమతోడనే, రాగాలు తీయుచు, అమాయకులైన మనుష్యులను ఆకర్షణ చేస్తూచేస్తూ ఆ దేగ్రామవాసియగు ఒక కాపింటి యువతిని మోసగించి చన్నదైతారీఖున అందరు పడుకొన్న అర్ధరాత్రమువేళ ఆభరణాల యుక్తముగా లేపుకొని సైకిలు నెక్కి పలాయనమగుచుండగా ఈసంగతి ఇటివారలకు తెలిసి ఆ యువకుని చేరువనున్న పల్లెను చేరుచుండగానే పట్టుకొని బలమైన దెబ్బలు కొట్టినందువలన క్రైస్తవయువకుడు అపాయస్థితికి వచ్చినాడు. పోలీసువారు పంచనామచేసినారు. పాపం యువతి కులమునుంచి వెలివేయబడినది. పెట్టుకొన్న నగలన్నిటిని వెనిమిటి పెరుక్కొనిపోయినాడు. క్రైస్తవుడేమో కదలకుండా మంచమును కౌగలించుకొన్నాడు. అందంమనున్న క్రైస్తవులందరికి అగ్రాసనాధిపతియైన చార్లెస్ పాధరీగారు మానుకోటకు వేంచేసినారు.

సారస్వత సమితి

(ఓ. వి.) తోటపల్లి (కరీంనగరుజిల్లా)

ఈసం॥ కార్తీకశుద్ధ సోమ॥ రమున ౧-౧౧-రవ తేదీని శ్రీయుత తోటపల్లి రంగారావుగారి అధ్యక్షతన పైసమితి స్థాపింపబడినది. శ్రీమాన్ అమరవాది వేంకట నరసింహాచార్యులుగారు సంఘస్థాపనము గురించి ఉపన్యసించినారు. సారస్వత కళాభివృద్ధి దీని ముఖ్యోద్దేశము.

పైసమితికి ఈక్రింది అధికారవర్గ మెన్నుకొనబడెను.

అధ్యక్షులు: తోటపల్లి రంగారావుగారు, ఉపాధ్యక్షులు బి. బుచ్చయ్యగారి కొండల్ రావుగారు, కోశాధికారి బి. నారాయణరావుగారు కార్యదర్శి: బి. చిన్న కొండల్ రావుగారు.

ధాన్యాలవసూలుకై క్రొత్త నియమావళి

రైతులకుగల అవస్థలు

పత్తేపురము (తాలూకా హుజూరునగరు)

ప్రస్తుతం నిజాంప్రభుత్వమువారు ఖుష్కీయగతి మక్కజొన్న సజ్జలు, జొన్నలు తరి యగతి వడ్లు చొప్పున యివ్వగలందుకు ఆజ్ఞయిచ్చినందున ఈ బీదరైతులు రాత్రింబవళ్లు నిద్రాహారములు లేక గడగడలాడుచున్నారము. ఈ సం॥రం పుబ్బకార్తెలో చెరువుకుంటలలోకి నీరురావటంచే, వరినాట్లుపెట్టినందున వరిపొలములు రోగంవలన నాశనమైనవి. యిచ్చట ఖుష్కీభూములు సారవంతమైనవి కావు. యగతి వకమగ ధాన్యముపండుట కరువు. యిటువంటి సమయములో ఈబీదరైతులు ప్రభుత్వమునకు యేలా ధాన్యం యివ్వగలుగుతారు. కాబట్టి తరి, ఖుష్కీభూములకు యగతి కొంత డబ్బురూపకముగానైతే యివ్వగలందులకు ప్రయత్నము చేయుదుము. కాబట్టి ధాన్యం మార్పుగలందులకు ప్రభుత్వముతో ప్రార్థించుచున్నారము.

హుజూరునగరు తాలూకా రైతులు

* *

(ఓ వి.) మహబూబునగరు ౬-౧౧-౧౩౫౮ఫ

రోజురోజు పరిశుభ్రత తగ్గుచున్నది. ముఖ్యరోడ్లలోనే మురికికాలువలు శుద్ధిచేయుటలేదు. చిన్నచిన్నవీధులలో పెంటలు పేడలు చాలావరకు పడియున్నవి. రోడ్లుకూడ రోజురోజు ఊడ్చుటలేదు. దోమలుఅధికమగుటచే మలేరియారోగము ప్రబలుచున్నది. లోకల్ఫండువారి స్వాధీనము పరిశుభ్రతాఖవుండేయప్పుడే బాగుండేదని, ఇప్పుడు వారుకమీషనర్ల స్వాధీనముండుటచే కాలోలు పరిశుభ్రము లేకుండాపోయినవి.

కిరాణధరలు కూడా హెచ్చుచునే యున్నవి. బుడ్డశర తగ్గుహెచ్చులు అగుచున్నవి. చేలుగుత్త తీసికొన్నవారు బుడ్డధర హెచ్చుతుందని బోరగిలపడుచున్నారు. కొన్నిచేలు వర్షము పడుటచే చాలవరకు చెడినవి. ధాన్యముకూడ సరిగాపండలేదు, సర్కారువారు యతరావకట్టికి మణుగుధాన్యమివ్వవలయునని శాసించినారు. రైతులు ఏలాఇవ్వవలయునోయని బాధపడుచున్నారు.

ఇంకాసాహుకార్లు దాచియుంచినబియ్యము, జొన్నలు వెలుపలికి తీయుచుండుటలేదు. వారు ధాన్యము వెలుపలికితీసినయెడల ధరలుతగ్గునేమో తెలియకున్నది

ARP

విజ్ఞప్తి

ప్రస్తుతము ఎ. ఆర్. పి. వారి రక్తనిధి స్థాపింపబడి దానములను స్వీకరించుటకు సిద్ధముగాయున్నది. ఆరోగ్యవంతులగువారు తమ రక్తమును ఒకపర్యాయము కంటె అధికముగాగూడ అప్పుడప్పుడు తమకేమియు చెడుపులేకుండా దానము చేయవచ్చును. దానముచేయువారికేమియు హానిలేదుగాని, బాధపడుచున్నవారు గాయపడినవారు, యితర ఔషధములన్నియు నిరుపయోగమైనప్పుడు, స్వస్థత నొందుట కుపయోగించును. ఇంతకంటె ఉత్కృష్టమైన దానమున్నదా!

అభినవ పద్ధతులవల్ల, రక్తమును పరీక్షించి, రెండు సంవత్సరములవరకు చెడిపోకుండా అనేకస్వరూపములలోయుంచి అత్యవసరసమయములలో ప్రాణరక్షణార్థము ఉపయోగించు ఏర్పాట్లు చేయబడినవి.

ఆరోగ్యవంతులగు స్త్రీ పురుషులు యావన్మంది తమ రక్తదానము చేయుటచే గొప్ప మానవసేవ చేసినవారగుదురు. అట్టివారి రక్తము అతి జాగ్రత్తగా యుంచి అత్యవసరములలోనే ఉపయోగింపబడునని ధృవపరచుచున్నాము.

లె. కల్నల్. వార్ఫే
యఫ్.,యమ్.,యస్. డైరెక్టర్, మెడికల్ అండ్ పబ్లిక హెల్తుడిపార్టుమెంటు.

హమీదుద్దీన్ అహమద్
హెచ్.సి.యస్, కంట్రోలర్ ఎ.ఆర్.పి మరియు ఆహారరేషనింగు

సూచన:- ఎ.ఆర్.పి.హాస్పిటల్, యాకూత్పురాయందూ రక్తదానముతీసుకొనుటకుఏర్పాటుచేయబడినది

క్రొత్త ధాన్యాల శాసనము కాస్తుకారు (రైతు) మొర

(నాగుబండి రంగనాయకులు గారు)

నిజాంరాష్ట్ర రైతులు (కాస్తుకారులు) కడు హీనస్థితిలో వున్నారు. అనగా యిటీవల ౪ నవంబరు ౧౯౪౮ తేదీన ఇండియామంత్రి అమెరీ మహాశయుడు శాసనసభలో సెలవిచ్చినట్లున్నారు. భారతదేశ ప్రజానీకంలో అత్యధిక భాగం చేసే రైతులు, తనకున్న కొద్దికొండలో కొద్దిపంటను పండించుకొని ఏలాగో కాలక్షేపం చేస్తూవుంటారు. ఆకాస్త పంట పండకపోతే వారికి పస్తు తప్పదు. తిండిగింజలుపోగా వాళ్ళకు మిగిలే బహుస్వల్పము దాన్ని అమ్ముకోగా వచ్చిన కొద్దిడబ్బుతో శిస్తుకడతారు. అప్పుల్ని తీర్చుకుంటారు. తమజీవిత నిర్వహణానికి కావలసిన ఇతరఆత్యవసర వస్తువులు ఏవో కొన్ని వుంటే వాటిని కొంటారు. చిన్న చిన్న విలాస వస్తువులనుసయితము వాళ్లు అప్పుడప్పుడు కొను క్కోవటం కద్దు. అయితే యిందుకు తమ నిత్యజీవితావసరాలను తగ్గించుకొని ఏలాగో కడుపుకట్టుకొని వాళ్ళు ఈపనిచేస్తారు” అని అమెరీగారన్నారు. ఇంతహీనస్థితిలోవున్న యీ కాస్తుకారు రైతులపై పులిమీదపుట్రలన్నట్లు యికరానికి ౧ మణుగునుండి ౫మణుగులవరకుతిండిగింజలు తప్పనిసరిగా కంట్రోలుధరకు సుంకనివ్వవలెను. దానికి డబ్బును సరకుగవర్నమెంటువారి గోదాముచేరిన తర్వాత యిస్తారు. అని యిటీవల శాసనంచేసినారనియు, దానిని వెంటనే అమలు జరుపుతారనియు తెలుస్తున్నది. దానికికారణం అనగా రైతులపై యీభారంపెట్టడానికి రైతుఆర్థికస్థితిచక్కబడుట నేమోనని గాబోలు. రైతు లేక కాస్తుకారు ఆర్థిక స్థితి ఎంతవరకు చక్కబడినదో పరిశీలిద్దాము.

ఈస్థితిలో (అమెరీమహాశయుడు) కొంచెము సుస్థితిలో మెల్లఉన్నట్లు పండినధాన్యంలో ఖర్చులుపోగా మిగిలిన అబహుస్వల్పపంటకు ధర ఎక్కువ రావచ్చును. (అనగా యిప్పటి ధరలనుబట్టి) అన్నారు. ఏమయింకా కొత్తపంట రాలేదు. యిపుడున్న అత్యధికధరలు. లాభాలు సాహుకార్లకే చెందినవి. రైతులకంత మాత్రం చెందలేదు. ఇప్పుడు ధరపల్లా రూ ౫౦-౬౦ అమ్ముచుండిన లేక బండా రధ్రుగింజలు నియమపంటలు (అనగా యిపుడు మార్కెట్టులో అమ్ముతున్న ధాన్యంపండినరోజులలో యింకా యీసంవత్సరం పంటకల్లాలు రాలేదు-) రోజులలో పల్లా రూ౧౫-౧౬ ధరకే సాహుకార్లు కొన్నారు! కొందరు అభాగ్యపు కాస్తుకారులు తమపంటను ౧౧-౧౨లకే అమ్ముకున్నారు. అప్పటికిఆధర అంతకుపై సంవత్సరముకన్న పల్లాకుషుమారు రూ ౨-౩లు మాత్రము ఎక్కువ అనగా షుమారుడవంతుమాత్రము పెరిగినదన్నమాట. కాని ఆనూక్రము పెరుగుదలకే అతనినిత్యజీవితావసరాలైన బట్టలు, పశువులు, యినుము మొదలైనవాటిని ౫రెట్లు మొదలు ౫రెట్లవరకు చెల్లించవలసివచ్చినది. అంటే అతనిపంటకు ౫వవంతుధర ఎక్కువవస్తే అతనిఆవసరాలకు ౫రెట్లు ఎక్కువచెల్లించవలసివచ్చినది. పెరుగుదలలో కూడా రైతులను ఎంతవరకుక్రుంగదీసినదో న్యాయదృష్టితో పరిశీలిస్తే ప్రతివ్యక్తికి అర్థమవుతుంది. ఇక ముందువచ్చేపంటవల్ల రైతుస్థితి బాగుపడునేమో అనుకోడానికి ప్రభుత్వంవారపుడే కంట్రోలు చేయబోతున్నా మంటున్నారు. ఈసమయాన్ని కనిపెట్టి అపుడే సాహుకార్లు కొత్తపంటకు ధర వుండదు, కంట్రోలువిధానం రాబోతున్నది అను ప్రచారం అపుడే కొన్నికొన్నిచోట్ల మొదలుపెట్టినారు. అసలేయీ సాహుకార్లు సర్కారువారి కన్నుముందే వారివిధాయకప్రకారం కొత్తపంటకు పాతసరకుధరకన్న ధరలుతగ్గించివేస్తారు ఇంతవరకు రైతుస్థితి ఏమాత్రం బాగుపడలేదు. ముందు బాగుపడుతుందన్న ఆశలేదు. యింతమాత్రానికే ప్రభుత్వంవారు రైతుస్థితి బాగున్నదనేవుద్దేశ్యంతో వ్యవసాయదారులను యికరంగకి౫ మణుగుల వరిధాన్యం, ౧మణుగునుండి ౫౦ సేర్లవరకు మెట్టధాన్యం కంట్రోలుధరలకు కాస్తుకారులు యివ్వవలెనని శాసించుచు ప్రజలలో ఏంతో నసుస్తవిషయములలో వెనుకబడినను మరియు తక్కినమాత్ర అన్నివర్గాలకన్న కడుహీనపు ఆదాయంకల్గియున్న దరిద్రకాస్తుకారులపై యీభారము పడవేయుటవల్ల యీవర్గస్థితి నల్లేముపై బండినడిచిన విధంగా అవుతుంది. అసలీభారంయీవర్గంపై పడవలసినది కాదు. ఇదిసాధారణంగా సాహుకారులు, స్టాకిస్టులువగైరా వర్గంమీద పడవలసినది. శాసనసభ ప్రజాప్రాతినిధ్యములో వున్నట్లయితే ఈశాసన సభ్యుడును యీవిధానం రైతువర్గముమీద పడనిచ్చువాడుకాడని తలంచవచ్చు. ఎందుకంటే కాస్తుకారులేక రైతు, కాలంనాడు కరువునాడు తుదకు బస్తాధాన్యం రూ౫౦, ౬౦లుఅమ్మినవారు పండినధాన్యం శిస్తుకుకూడసరిపోనినాడు పస్తులుపడుకొని పెండ్లాముమెడలలోని పుస్తెలతోసహితం అమ్మి శిస్తులుచెల్లించినవారు ఆనాడుశిస్తులు తగ్గించినారా! కానియింతటితో సరిపోయిందా, లేదు.

సర్కారువారికి చెల్లించేశిస్తుకన్న కేవలం లాభరూపకంగా కాస్తుకారులనుండి ౭-౧౦రెట్లు ఎన్నో రకాలుగా, సాహుకారు, బంజరుదారు, జాగీరుదారు, మన్సబుదారు, మక్తేదారు, అగ్రహారీకులు, పట్టేదారు మొదలైనవారున్నారే, వారు వారి లాభంలోనుండి ప్రభుత్వంవారికిఏమైన గదమ్మిడీ చెల్లించుతున్నారా? లేదని నిష్కర్షగా చెప్పవచ్చును. కాని యీమధ్య అధికలాభాల పన్ను వేసినారేమో కాని అదివాండ్లలో(అనగా పైనుదహరించిన ధనిక భూస్వామివర్గము) నూటికి ఏ యిద్దరో చెల్లిస్తారు. ఆదయినా రైతుకాస్తుకారుమాదిరిగా పండినా ఎండినా యివ్వటంకాదేమో! తమకొచ్చిన లాభంలో (అదైన ౫౦వేలకుపైగా లాభం వచ్చిన వారికేవరిస్తుం. కొంత మినహాయింపుపోను మిగిలినకొంతతో కొంతమాత్రమే పన్నురూపకంగా చెల్లిస్తారు.

అసలు యీవిధానం ఎందుకు మొదలైనదో, చాలామందిప్రజలకు సరిగా తెలియక ఎంతోమందికి అనేకఅనుమానాలు కలుగుతున్నవి. యిందుగురించి ప్రాంతీయదేశభాషలలో స్పష్టప్రకటనలు చేయాలి ఈవిధానానికి సరిపోయేధాన్యం, మార్కెట్టుసరకు, రైతుల (కాస్తుకారులు)వద్దనుండికొని కంట్రోలు ధరలకు ఆవిధానాన్నిఅమలుచేసి అందుకు అయ్యే నష్టాన్ని పై ధనికవర్గమునుండి అనగా సాహుకారు బంజరుదారు, జాగీర్దారు, మొదలైన వారినుంచిపన్ను రూపకంగాగాని, లేక యింకాఏయితరరూపకంగా గానివసూలుపరచి సమరునష్టాన్నిపూడ్చుకూడదా! లేక స్టాకిస్టులనుండి వారిస్టాకులో కొంతభాగం కంట్రోలుధరకు తీసుకొనకూడదా? ఇదివరకేపడే భారాలు మోయలేక కృంగికృశించి నలిగి మాడిపోతున్న యీకాస్తుకారుమీదనే యీభారం వేయటం వుచితమని ప్రభుత్వంవారి అభిప్రాయమా? ప్రతివ్యవసాయదారుపండించుపంటలోనుండి కొద్దభాగమేకదా? అని కొందరుసమర్థించవచ్చునుకాని- అమెరీమంత్రిచెప్పినట్లు కాస్తుకారుకుమిగిలే బహుకొద్దిలోనే సమస్తమైనఖర్చులు వెళ్ళాలి, మరియు ఎపుడైనా రైతు (కాస్తుకారు) ఏదైనచిన్న విలాసవస్తువుకొంటే అతని నిత్యావసరాలుతగ్గించుకొని, కడుపుకట్టుకొని జీవనంచేయాలి అనికదా యిండియామంత్రిచెప్పినాడు. సర్కారు వారికిచెల్లించే యీ ధాన్యంలో ఆవిలాసవస్తువు ఖరీదుషుమారుగావవంతుకూడ వుండదనుకుంటాను. అంతచిన్నవస్తువు కిపను పడుకోవలసివచ్చినపుడు, కాస్తుకారు ఎంతకడుహీనస్థితిలోవున్నాడో ప్రతి మానవబుద్ధికి సూక్ష్మంగా అర్థమవుతుంది.

మిగిలిన ఆ కొద్దిగింజలలోనే అన్నిఖర్చులు పోవలెను, సర్కారుకు రికివ్వవలెను, తిరిగిశిస్తును కేరేధాన్యం అమ్మవలెను. ఇక తిండికిమిగిలేగింజలు ఏవిఖరీదుఅయినశిస్తుతో చెల్లుపోతుందేమో లేకశిస్తుటయిముకుఅయినా డబ్బువస్తుందేమో అనుకుంటే శిస్తు అయిపోయిన తర్వాత ఎన్నాళ్ళకొస్తుందో తెలియదు.

కష్టాలేకాక యింకా ఎన్నో కష్టాలున్నవి పంటలుపండించే భూమిలో చాలావరకు అనగా కాస్తుకారులు సేద్యముచేసేభూమి చాలావరకు పట్టేదారు, బంజరుదారు మక్తేదారు, జాగీర్దారు, మనసబుదారు, అగ్రహారికులు మొదలైనవారికి చెందివున్నది. వీరంతాసాధారణంగా కాస్తుకారుల నుండి భూమ్నయిలాగా రైతులకన్న ౩,౪,రెట్లు ఎక్కువ పన్ను వసూలుచేస్తారు. కొందరుకాస్తుకారులవద్ద, పైవర్గంవారు వాండ్లు పండించుకొనే పంటలోనుంచిసగం (కొన్నిచోట్ల మూడింటరెండు వంతులుకూడ) మక్తా, లేక, కౌలు, లేక, పాలు రూపకంగా వసూలుచేస్తారు. మళ్లీవచ్చేసంవత్సరం ఆకాస్తుకారుకే భూమి యివ్వరు వారిష్టమొచ్చిన యింకొకకాస్తుకారుకుయిస్తారు,యిపుడుప్రభుత్వం వారు వసూలుచేసే గింజలు కాస్తుకారు నుండి వసూలుచేయవలసినదిఆజ్ఞవున్నట్లు తెలిసినది. కాస్తుకారులుతాముపండించినపంటలో భూస్వామికేపోగా మిగిలినపంటలోనుంచేయీయివ్వవలెనా? భూస్వామివర్గం చాలాచోట్ల యిదేవిధంగా అంటున్నారు. ప్రతిసం॥రం॥ కూడ తమప్రతుకు తెరువుదారి తెలియకకష్టించి చేసేభూమిపై కాని ఫలసాయంపై కానిహక్కు లేక పైభూస్వాముల చేతపీల్చి పిప్పిచేయబడి జీవచ్ఛవమైయున్న యీ కాస్తుకారు భారమువహించవలెనా? అనగాభూస్వామికేఏబాధలేదన్నమాట అంతాఅదిమన్నకొని బ్రతికేవరిద్ర కాస్తుకారు దేనన్నమాట.

ఇంతటితోఅయిపోయిందా లేదు. సర్కారువారికి చెల్లించేగింజలు సర్కారువారు నియమించిన ప్రకారమే కమిటీలువసూలుచేస్తాయనేనమ్మక (కొన్ని సరీగాచేయవచ్చు కొన్నిచేయకపోవచ్చు) ఏమిటి? సర్కారువారు నిర్ణయించినది. తూనికపద్ధతి, అది రైతులలో ౧౦౦లకు ౧గురికికూడ సరిగా తెలియదనవచ్చును. అపుడే కొన్నిప్రాంతములలో ౫మణు గులవడ్లుఅంటే బస్తాఅనిఅంటున్నారు (యిక్కడ బస్తాధాన్యంసాధారణంగా షు ౬-౧౦ సేర్లుంటుంది) ఏదో ఎండాకాలం ఏప్రూట కాపూటబండి బాడుగ తెచ్చుకొని పొట్టపోసుకొనే యీ కాస్తుకారుకే బండ్లకిరాయికట్టవలెను. సరే. కానివాడుగ వెంట చేయివ్వరట. సాధారణంగా, ప్రతికాస్తుకారుపండించేపంట చాలావరకు కామపూర్తిగాఅనిచెప్పవచ్చును. స్టాకిస్టులవద్దకుచేరుతుంది అందులోబహురకాలవారున్నారు. ఉ, సాహుకారు (నాగులకిచ్చేవాండ్లు) నిల్వలుచేసేవారు (ధరపెరుగుదలనిమిత్తంత భూస్వాములు మొదలైనవారు అంతుకొని, కొంతనిర్ణీ) మొత్తంనిర్ణయించి అంతకన్నఎక్కువధాన్యం నిలువవుంచుకొన, ప్రతినిల్వదారునుండి అతనినిల్వలో నుండి యింకొన్నివంతులని నిర్ణయించి అన్నివంతుకంట్రోలుధరలకు యీకమిటీలద్వారానే వసూలుపరచినట్లయితే కాస్తుకారుకు యిబ్బందివుండదు. సర్కారువారి ఆశయం అనుకొన్న దానికంటే ఎక్కువ నెరవేరుతుంది మ.ఘ.వ. నిజాంప్రభుత్వం వారు, యీశాసనాన్ని కాస్తుకారుల బారినుండి యీభారంతొలగించనట్లయితే తాము (సర్కారువారు) యిదివరకు కృషిచేసిన ముందు ఎంతో కృషి చేయవలసి యున్న “ఎక్కువ ఆహారమును పండించుడు” అనే వుద్యమము యీసంవత్సరం కొంతఫలించిన వచ్చే సంవత్సరం ఎంతమాత్రము ఫలించదని నిష్కర్షగా చెప్పవచ్చును. కారణంఏమంటే, యీసం॥రం వ్యాపారపుపంటలు (నువ్వు, వేరుసెనగ, మొ॥) వేసుకొన్న కాస్తుకారులకు ఏ యిబ్బందిలేదు. మరియు ఆహారధాన్యములు పండించు కాస్తుకారులకన్న లాభంలోవున్నారని చెప్పవచ్చును. ఇదేఅభిప్రాయం యిప్పటికేపుడు రైతులలో ప్రబలిపోయినది, కాబట్టి వచ్చేసంవత్సరం ఆహారపంటలువేసుకునేసేనుభూమి విస్తీర్ణము తగ్గవచ్చునేమోఅని భయపడవచ్చును. ఈశాసనం రైతులు (కాస్తుకారులు) బారినుండి తప్పక తొలగించాలి అన్నివిధాలా ఆలోచించి తప్పక వీరిబారినుండి తొలగించియింకోవిధంగా యీవిధానముఅమలు జరుపుటకు ఎన్నోమార్గాలున్నవి. అట్లా అసలు వీలుకాదనుకున్నట్లయితే యీక్రింద ఉదహరించిన మార్పులు అయినా చేస్తే కాస్తుకారుబాధ కొంత తగ్గవచ్చును.

౧ ఎకరాలు సక్రమంగా లెక్కతేల్చుటలోను గింజలు వసూలుచేయుటలోను (కాస్తుకాబడిన రఖ్బాభూమి) గ్రామకమిటీలు సక్రమంగా ప్రవర్తించవలెనని సర్కారువారి జతాయింపు.

౨ గవర్నమెంటువారు నిర్ణయించిన గింజలు నిర్ణీతము (అనగా సర్కారువారుతీసుకొనేధాన్యం యికరానికి) సగానికిసగం తగ్గించివేయుట.

౩ మేతకొరకు వేసిన జొన్నచేలు, యెండిపోయిన లేక యితరవిధంగా చెడిపోయిన పంటచేలను మినహాయింపుచేయుట.

౪ సదరుధాన్యానికి నిర్ణయించబోయేధరను ముందుగానే నిర్ణయించి ప్రకటించుట.

౫ అట్లా నిర్ణయించిన ధరప్రకారం అయ్యే డబ్బునుకాస్తుకారులవద్దధాన్యంతీసుకున్న వెంటనే యిచ్చివేయుట.

౬ బండ్లకిరాయలనుకూడ నిర్ణయించి వెంటనే యిచ్చివేయుట.

౭ ఇదివరకే పండిపోయిన సజ్జలు మొదలగు పంటలువేసిన భూములను యీ శాసనమునుండి తొలగించుట, లేక మినహాయించుట.

౮ కమిటీలను సరియైన ప్రజాసేవా తత్పరులతో ప్రజాభీష్టులను స్థాపించుట.

౯ కాస్తుకారులనుండి పండినపంటలో సగము ముప్పాతికపాళ్లు వసూలుచేసేవర్గంనుండేసర్కారువారు వసూలుచేసేధాన్యం యిచ్చునట్లు ఏర్పాటు చేయుటలో సర్కారువారు వారుచేసేఆజ్ఞకు తిరుగులేదంటె శిరసావహించదలచి కనీసముకోరేమార్పులే యీస్వల్ప రూపములో వుంటాయనవచ్చును. ధనికవర్గంపై యీ చట్టం అమలుపరచటానికి ఎన్నో అవకాశాలున్నవనుకోవచ్చును. మ.ఘ.వ.నిజాంప్రభుత్వము వారుతప్పక పునరాలోచించుతారని వారి చల్లనినీడలక్రింద వుండే సమస్తకాస్తుకారుల దృఢాభిప్రాయమైయున్నది.

వైస్రాయిగారితో మున్షీగారి సంభాషణ

కె.యం.మున్షీ గారు వైస్రాయి వేవెల్ గారితో నవంబరు ౧౦ తేదీన క్రొత్తఢిల్లీలో సంభాషించినారు. ఈసంభాషణలగురించి "ఫ్రీప్రెస్ జర్నల్" పత్రికకు క్రొత్తఢిల్లీవిలేఖరి అఫీల్లో జను అనుకొను చూచిన సంగతులను తెలిపినాడు. అతనిఅభిప్రాయప్రకారముగ నున్నచో, మున్షీగారు బొంబాయి గవర్నరుగారి ద్వారా ఈసంభాషణను కుదుర్చుకొనిరట. మున్షీగారు వైస్రాయి వేవెల్ గారి రాజకీయాభిప్రాయా లనుకనుగొని గాంధీగారిని దర్శించుటకు అనుమతిపొంది, ఇండియాలో రాజకీయప్రతిష్టంభమును తొలగించే విషయంలో గాంధిగారి అభిప్రాయాలను కనుగొని, వీలైనచో కాంగ్రెసుకున్న ఇండియాప్రభుత్వాని కిన్ని సంధికుదుర్చుటకు రాయబారము జరుపవలెనను ఉద్దేశ్యముతో వైస్రాయిగారితో మాట్లాడుటకు మున్షీగారు పోయిరనుకొనుచున్నారు, వైస్రాయిగారు కొన్నిమాసాలవరకు, ఇప్పుడు దేశములో ఆహార సమస్యను పరిష్కారమయ్యేవరకుకూడా రాజకీయసమస్యలవిషయమై చర్చించ దలచుకొనలేదని మున్షీగారికి సంభాషణవల్ల కనిపించినదట. మున్షీగారిని ఇండియాప్రభుత్వ గృహాంతమంత్రిగా రాబోవు ఏప్రిలునెలలో విరమించబోవు సర్ రెజినాల్డు మాక్స్వెల్ గారి స్థానములో నియోగించవచ్చునని ఒక వదంతి పుట్టినది.

—

ఇండియాకు కెనడావారి హైకమిషనరు

—

కెనడాప్రభుత్వమువారు తమకు ఇండియాలో తమపక్షమున హైకమిషనరుగను అధికారినిఏర్పాటు చేసికొనవలెనని కోరికయున్నట్లు బ్రిటిష్ప్రభుత్వమునకును, ఇండియాప్రభుత్వమునకును తెలియబరచినారు.

—

చక్కెర ధరల హెచ్చింపు

—

ఇండియా ప్రభుత్వమువారు నవంబరు ౧౦ తేదీనాటికి ఉండిన నిలవచక్కెరధరను మణుగునకు ౧ాణా లకు హెచ్చించినారు. చక్కెర అన్నిప్రదేశముల వారలకును సరిగా అందుటకై ఇట్లుచేసితిమని చెప్పినారు. ఇందువల్లవచ్చెడిలాభాలను ప్రభుత్వంవారు ఏవిధంగా వ్యయముచేయదగునో ఆలోచించుచున్నారు. చక్కెరయొక్క ప్రాతధరలకు క్రొత్తధరకుగలభేదము ఎంతోఅంత క్రొత్త యక్సైజు పన్నును టోకు వ్యాపారస్థులనుండియు, చిల్లర వ్యాపారస్థులనుండియు, కార్ఖానాల నుండియు. నిలవయుంచు వారలనుండియు నవంబరు ౧౦వ తేది నుండియే వసూలు చేయుటకు ఆజ్ఞయైనది.

—

మెహర్‌ఆలీగారికి ఆరోగ్యం

నవంబరు ౧౦ తేది నాటికి మెహరలీగారి ఆరోగ్యము బాగుపడుచున్నట్లు తెలిసినది.

—

ఈస్వభానునామ సంవత్సర కార్తీక బహుళ నవమి శనివారమునకు సరియగు ౨౦-౧౧-౧౯౪౩ తేదీ శ్రీవాదుబందు వీరాంజనేయాలయ ద్వితీయ బ్రహ్మోత్సవ మతివైభవముతో జరుగగలదు, ఈ ఆలయము సికింద్రాబాదునకు ఒక మైలుదూరములో గలదు.

హితే ఎక్సలెన్సి హైద్రాబాదురాష్ట్ర (ప్రధానామాత్యులవారిచే హైదరాబాదు రక్షణ నిబంధనములక్రింద మూలధనము నుపయోగించుటకు అనుమతి పొందనైనది-ఈప్రణాళిక ప్రతి హైదరాబాదు జాయింటుస్టాకు రిజిష్ట్రారువద్ద దాఖల్ చేయబడినది.

—

షేర్లకు దరఖాస్తులు23-11-1943 నుంచి తీసికొనుట ప్రారంభించి షేర్లు పూర్తి అయ్యేవరకు తీసికొనబడును.

—

దక్కన్ ఆయిలుమిల్సుకంపెనీ లిమిటెడు

(హైదరాబాదు కంపెనీల ఆక్టుప్రకారం నిర్మించబడినది.)

—

ప్రణాళిక

—

నిర్ణీతమూలధనము	హాలీ రు 200,000
జారీచేయబడినమూలధనము	100,0'0

వాటా1కి 100 రూపాయిల చొ॥ 1000 సామాన్యవాటాలుగ విభజింపబడినది. దరఖాస్తుతో 25 0-0, అల్లాటుమెంటులో 25-0-0 మిగిలినవిమూడునెలలవ్యవధితో రెండుపర్యాయములు 25-0-0 చొప్పున ఇవ్వవలెను

పైమూలధనములో డైరెక్టర్లు వారి స్నేహితులు రు 50,000 విలువగల 500 వాటాలను తీసికొనియున్నారు, మిగిలినవి విక్రయమునకు సిద్ధముగా యున్నవి.

డైరక్టర్లు

1. శ్రీమహంత్ బాబాపూరణదాస్ ఉదాసీనజ్యాకము, హుసేనిఆలం, హైద్రాబాదు
2. ఏ. హామీద్ సుల్తాన్, వజీర్ సుల్తాన్ అండుసన్సు అమ్ముగుడస్ట్రీటు,సికింద్రాబాదు
3. మంచుసత్తయ్య, వర్తకులు, ఉస్మానగంజు హైదరాబాదు.
4. సిద్దోజీ రామస్వామి మేనేజింగుభాగస్థుడు, యస్. రామస్వామి అండుకో కమ్మరిగూడ, సికింద్రాబాదు.
5. డాక్టరు వి.బి. పటంకర్ యల్.యం.యస్. సుల్తానుబజారు, హైదరాబాదు.
6. దేవారాంభవాన్. వర్తకులు, కింగ్సువే సికింద్రాబాదు
7. జి. కే. రామారావు, ఎక్సఅఫిషియో డైరక్టరు 483, మెట్టుగూడ,సికింద్రా॥

వైద్యసలహాదారు

డాక్టరు వి. బి. పటంకరు యల్. యం. యస్. నైజాం సర్కారు శాస్త్రపరిశోధక సభ్యులు, సుల్తానుబజారు హైద్రాబాదు.

లీగలు సలహాదారులు

డి. జి. రావు యల్ యల్. బి. (ఆనర్సు) బారిస్టర్ ఆట్ లా కాచిగూడ హైదరాబాదు-దక్కన్

ఆర్. జి. నందీపూర్కర్ బి. యస్.సి. యల్ యల్. బి. హైకోర్టువకీలు హైదరాబాదు.

ఆడిటర్లు: మెసర్సు మూర్తి అండుకో, హైదరాబాదు

బ్యాంకర్లు: సెంట్రలుబ్యాంకు ఆఫ్ఇండియా సికింద్రాబాదు మంచుసత్తయ్య ఉస్మానగంజ, హైద్రాబాదు.

మేనేజింగు ఏజంట్లు. ఇండిపెండెంటు ట్రేడింగుకంపెనీ హైదరాబాదు.

రిజిష్టర్డుఆఫీసు: సుల్తానుబజారు, హైదరాబాదు

ఫ్యాక్టరీ: ఘటకేసర్ యన్. యస్. రైల్వే

పరిశోధనాలయము: సుల్తానుబజారు-హైదరాబాదు

1 సామాన్యముగ మెమోరాండములో వివరింపబడిన ఉద్దేశ్యములకొరకును, ముఖ్యముగా రిఫయినుడు ఆయిలు, ఫార్మసూటికల్ మందులు తయారుచేయుటకు ఈ కంపెనీ నిర్మించబడినది,

2 హిందూదేశములోను ముఖ్యముగా దక్కనులోను తైలములు మొదలగునవి తయారుచేయుటకు కావలసిన విత్తులు విస్తారముగ దొరకుచున్నను, విదేశములనుంచి సిద్ధతైలములు విరివిగా హిందూదేశమునకు నూటికి నూరురూపాయిల లాభముతో దిగుమతి చేయబడుచున్నది. కంపెనీస్థాపకులు పరిస్థితుల నన్నిటిని యోచించి ఆము తైలములు తయారుచేయుట చాలా లాభదాయకమని స్థిరపరచియున్నారు. ఆము దాలు, వేరుసెనగ, నువ్వులు మొదలగునవి తైలములు తయారుచేయుట కవసరము. ఇవి హైదరాబాదు సంస్థానములో చవుకగా దొరకుటచేత తైలములు తయారుచేయుట చాలాసులభము, లాభకరము.

3 సామాన్యప్రజలందరు తైలములు ఎక్కువగా వాడెదరు. ఆహారమునకు దేహసౌందర్యమునకు ఉపయోగింతురు, అందువలన తైలముల నమ్ముటలో కష్టమే మాత్రముండదు. ప్రస్తుతధరలనుబట్టి అయితేనేమి, నూటికి 12 రూపాయిలచొప్పున లాభమువచ్చునని అంచనావేయబడినది

4 సాక్షిభూతమగు గుణముగలిగిన ఆయుర్వేదఔషధములను, ఇంగ్లీషుఔషధములను తయారుచేయుటగూడ కంపెనీ ఉద్దేశములలో ఒకటి అయియున్నది ఈశాఖకు, నైజాంశాస్త్ర పరిశోధకులగు డాక్టరు వి. బి. పటంకరుగారు నడిపెదరు-వారి యాజమాన్యమున శాస్త్రీయఔషధములు వైద్యులు కోరినంత గుణవంతముగ తయారుచేయుటకు వీలున్నది- ఔషధ పరిశ్రమలలో వచ్చులాభములు బాగుగా యుండునని సర్వులకు తెలిసినవిషయము. కనుక ఈశాఖనుండి మంచిలాభములు రాగలవని ఊహింపబడుచున్నది-

డైరక్టర్లు

5 కంపెనీ మూలధనములో 20 వాటాలు కలిగిన ప్రతియొకరు డైరక్టరుగా ఉండుటకు అర్హులు- డైరక్టర్ల ఉపకారవేతనము సమయానుకూలముగా నిర్ణయించబడును అయితే హాజరైన ప్రతిసభకు హాలీ పదిరూపాయిల చొ॥ స్వీకరించుటకు డైరక్టర్లు అంగీకరించియున్నారు-

ఇండిపెండెంటు ట్రేడింగుకంపెనీ, ప్రొప్రయిటరగు జి. కే. రామారావుగారు కంపెనీ లిసకిమ్మవేతనము కమీషనువరకు ఈ కంపెనీతో సంబంధము గలిగి యున్నారు-

మేనేజిమెంటు

సెంట్రలుఆఫీసు చూచుటకు వీలయిన మేనేజింగు ఏజన్సీ ఖరారునామా ప్రకారము కంపెనీ మేనేజిమెంటు 30 సంవత్సరములవరకు ఇండిపెండెంటు ట్రేడింగుకంపెనీ కివ్వబడినది, సదరుకంపెనీ నెల 1కి 250 రూపాయిలు హాలీ వేతనమిచ్చుటకును నికరాదాయముపై నూటికి 12—3—0 చొ॥ కమీషన్ ఇచ్చుటకును సమ్మతింపబడినది వారికి డైరక్టర్లలో ఇద్దరిని నియమించుటకు హక్కుగలదు-వారిలో ఒకరు రామారావుగారు అయియున్నారు- అవసరమొచ్చిన రెండవవారు నియమించబడుదురు-

కనీసపు చందాధనము

కంపెనీ మూలధనములో 250—0—0 రూపాయిలు వాటాలు తీసికొని వాటిపై దరఖాస్తుపైకము చెల్లించిన వెంటనే అల్లాటుమెంటు చేయబడును,

ప్రారంభఖర్చులు బ్రోకరేజి

8 కంపెనీప్రారంభఖర్చులు 4000 రూపాయిలకు మించవని ఊహింపబడుచున్నది, ఆమొత్తమును కంపెనీభరించును. అంగీకరింపబడిన బ్రోకర్లకు 100-0 0 షేరు1కి 3—0—0 మించకుండా కమీషను ఇవ్వబడును-

దస్తావేజుల పరీక్ష

9 మేనేజింగు ఏజన్సీ ఖరారునామా, ఆర్టికల్సు ఆఫ్ అసోసియేషన్ ఇతర దస్తావేజులు కంపెనీ సెంట్రలుఆఫీసులో చూడవచ్చును

సామాన్యవిషయములు

కంపెనీ అచ్చుదరఖాస్తు ఫారములపై, వాటాలకొరకు దరఖాస్తు పంపవలెను. షేర్లు అల్లాటుమెంటయిన 6నెలలలోపుగా షేరు సర్టిఫికేట్లు జారీచేయబడును,

ప్రతిషేరు మీటింగులో ఒకసమ్మతి (వోటు) కలిగియుండును పోలుఅనగా వోట్లు లెక్కించవలెనని మరారతుచేసినప్పుడు షేరు ఒక్కంటికి ఒక్క వోటు యుండును-

కంపెనీషేర్లకు దరఖాస్తుచేయు ప్రతివారును కంపెనీ దస్తావేజులలోని అంశములను అన్నిటిని తెలిసికొనినటుల నే భావింపబడును.

కంపెని మెమోరాండా ఆర్టికల్సు రూ1—0—0చొ॥ కంపెనీవద్ద ఒక్కొక్క ప్రతి దొరకగలదు

కంపెనీ ప్రణాళిక దరఖాస్తుఫారములుకంపెని రిజిష్టర్డు ఆఫీసులోను సెంట్రలు ఆఫీసులోను డైరక్టర్లవద్దను కంపెనీ బ్యాంకర్లవద్దను దొరకును

పైకం, కంపెనీబ్యాంకర్లవద్దగాని సెంట్రలు ఆఫీసులోగాని జమచేయవలెను అల్లాటయిన షేర్లపైకము గిరిగి దరఖాస్తుదార్లకు ఇవ్వబడును

అల్లాటుమెంటు పైకంగాని తరువాత ఇవ్వవలసిన కిస్తుపైకములుగాని సకాలములో ఇవ్వనియెడల సదరుషేర్లు పైచెల్లింపబడిన మొత్తములు కంపెనీకి చెందిపోవును. షేరుహోల్డర్లకు వాటిపై ఏవిధమైన హక్కుండదు

కంపెనీకి సంబంధించిన ధనమంతయు వ్యవహారములు హాలీసిక్కాలో జరుపబడును

ఈ ప్రణాళిక 21—10—43 వ తేదిన డైరక్టర్ల మీటింగులో మంజూరుచేయబడినది-

చందా వివరాలు
సంవత్సరము చందా ౬ పతి రూపాయలు
ఆరునెలలకు „ ౩-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరచందా ౮ రూపాయలు
విడి ప్రతిక ౦-౧-౬
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No53 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 18 - 11 - 1943

స్త్రీలకు శిశువులకు సహాయము

ఇంకను ఎక్కువ డాక్టర్లయొక్కయు, నర్సుల యొక్కయు అవసరములను గూర్చి నీలోఫర్ రాకుమారి.

రాకుమారి నీలోఫర్ ఫరహత్ బేగంసాహెబా గారి అధ్యక్షతక్రింద హిల్ ఫోర్టుసౌధములో గత శనివారము హైదరాబాదు స్త్రీశిశువైద్య సంఘము యొక్క సభ జరిగెను. మ. ఘ. వ. శ్రీ నిజాం ప్రభువారేణ్యులు ఈక్రింది సందేశమును మిక్కిలి దయతో పంపిరి,

"బిరారురాకుమారి పోషణక్రిందను, నీలోఫర్ రాకుమారి అధ్యక్షతక్రిందను హైదరాబాదు స్త్రీ, శిశువైద్యసహాయ సంఘము ఏర్పడినదని తెలిసి ఎంతయు హర్షించితిని, సంఘముయొక్క ఉద్దేశము రాజ్యపు జాతి నిర్మాణ కార్యక్రమమున ఎంతయో ప్రాముఖ్యతవహించగలవు. ఈసంఘము యొక్క కార్యక్రమము గ్రామ ప్రాంతములలో కూడ సాగింపబడునని తెలిసికొని ప్రత్యేకముగ సంతోషించితిని. ఏమనగా గ్రామ ప్రాంతములలో వైద్యసహాయము యొక్క అవసరము అత్యధికముగానున్నది. ఈసంఘము జయప్రదముగా కొనసాగుగాక యని కోరుచున్నాను.

సభను ప్రారంభించుచు ఘనతవహించిన బిరారు యువరాణిగారు గ్రామప్రాంతములలో అన్నిచోట్లను ఈసంఘశాఖలు త్వరలో స్థాపింపబడునని తమఆశను వెలిబుచ్చిరి,—

తమఅధ్యక్షోపన్యాసములో నీలోఫరు రాకుమార్తెగారు ఇట్లు సెలవిచ్చిరి—

"గ్రామప్రాంతములలో అనారోగ్య పరిస్థితులు ఉండుటవల్ల జాతీయజీవితమునకు ఎంతయో అపాయకరముగ నున్నది,

"ప్రతివెయ్యిమంది జనసంఖ్యలో సగటున ౧౦-౧౫మంది రికెట్సువల్లను. ౧౦-౧౫మంది కేపీ జ్వరమువల్లను, ౫౦మంది సామాజిక రోగముల వల్లను ఆరు,పదిమందికుష్ఠురోగమువల్లను; ఐదు,ఆరుమంది క్షయరోగమువల్లను ౬-౭మంది గుడ్డితనమువల్లను, ఇద్దరుఉన్మాదమువల్లను బాధపడుచున్నారు. మొదటికాన్పుకు తల్లియొక్క సగటు వయస్సు ౧౫-ఏండ్లు పుట్టిన మొదటిసంవత్సరములో ౧,౦౦౦కి ౨౦౦-౨౫౦మంది శిశువులు చనిపోవుచున్నారు, ౧,౦౦౦కి ౧౫-౨౦మంది ప్రసవ బాలింతలు చచ్చిపోవుచున్నారు; ఈ విషయములనుచూడ వైద్యసహాయముయొక్క అవసరము ఎంతకలదో ఆరోగ్యదృక్పథమును కలిగించుట ఎంతఅవసరమో. ఆరోగ్యపరిచారము సలుపుట ఎంతఅవసరమో తెలియుచున్నది- సాంఘిక రోగములవల్ల ఎంతప్రమాదము సంభవించుచున్నదో చెప్పుట వీలులేదు, ఈరోగములుకల వారిపిల్లలు అంధులుగను, ఉన్మాదులుగను, పక్షవాతపీడితులుగనుఉండి, జీవన్మృతులైయుందురు. అందుచే ఇప్పుడు ఈ సాంఘికరోగములను కుదుర్చుటకు చికిత్సాలయములను స్థాపించుటయేగాక, ఇకముందు ఇట్టిరోగములు రాకుండజేయుట చాల అవసరము'

క్షయరోగము ప్రత్యేకముగా అత్యధికము స్త్రీలలో వినాశమును కలిగించుచున్నది. స్త్రీల కొరకును, పురుషులకొరకును క్షయరోగ నివారణాలయమును స్థాపించుటలో మనసంఘము తోడ్పడవలెను'

క్షయరోగముతో చచ్చిన ప్రతిమనిషియు౧౦౦ గురుకు ఆరోగములో విడిచిపెట్టుచు, ప్రసూతికాలములో రక్తక్షీణతవల్లను, సూతికా తమవల్లను; ఎల్లాగైచనిపోవుచున్నారు రక్తక్షీణతను నివారించు పెక్కుకేంద్ర చికిత్సాలయములుండుట మిక్కిలి అవసరము, ఇప్పుడు పట్టణములోనున్న శిశు సంరక్షణాలయములకు అనుబంధముగా ఇవి ఉండుటఅవసరము, వైద్యశాఖయొక్క పరిశోధనాలయములు ఈవిషయమున సహకారముచూపవలెను.

మంచినేర్పరులగు నర్సులు ఉన్నప్పుడే మన సంఘము పనిసఫలమగును ఇప్పుడుఇండియాదేశమంతటియందును ౭౫,౦౦మంది నర్సులున్నారు, డాక్టర్లు ౪౨,౦౦౦మందికలరు. భారతదేశములో ఆరోగ్యతనిఖీగూర్చి వ్రాయబడిన ఆక్స్ఫర్డుకరపత్రమునుబట్టి ప్రతి ౨౦౦౦మంది జనసంఖ్యకు ఒక డాక్టరుకావలసియున్నాడు' దీనినిబట్టి మనదేశములో ౨౦౦,౦౦౦ డాక్టర్లు కావలసియున్నారు, మనప్రథమప్రయత్నములో మంచినర్సులుతయారుచేయుట అవసరము వైద్యశాఖవారి సహకారముతో ఈసంఘమువారు నర్సులట్రైనింగు పనిచేయుచున్నారు, రోగమును పూర్తిగా నిర్మూలించుపని మనప్రజలలోనెరిగినంత యోసంఘ చేసిన కానికాజాలదు, అందుకైపరిశుభ్రజీవితము యొక్క ప్రాముఖ్యతనుగూర్చి చెప్పు సోషల్ విజిటర్లఅవసరముకలదు, ఈ ముఖ్యావసరమునుగూర్చి ఒక శాసనమూగావించి ప్రభుత్వమువారుకూడ దీనికి తోడ్పడుదురనిసే నాశించుచున్నాను, రాజ్యముయొక్క అన్నితరగతులప్రజల సంపూర్ణసహాయము లేనిచో ఇంతగొప్పకార్యము జరుగజాలదు, ఇందుచే ఇక్కడఉన్నవారికిని ఉమ్రాలు,జాగీర్దారులు, దానధర్మపరులగుపౌరులు సంఘసేవపరులగు స్త్రీ పురుషులు, వీరందరికి నావిజ్ఞాపనయేమన ఇప్పుడుఈదేశమును ఆవరించియున్న రోగముయొక్క ఆపదనుండి రక్షణచేయుటకు తమ సంపూర్ణసహకారమును ఇవ్వవలెను' అధ్యక్షోపన్యాసమైన తరువాత సంఘముయొక్క కార్యవర్గియైన నవాబు మెహిదియార్జంగు బహదూర్ గారు, జూబ్లీపురవాసియగు బెజోంజిగారు రు ౪౦,౦౦ లు ఖర్చుపెట్టి ఒక ప్రసూతిశాలను స్థాపించుట స్వయముగాపూనుకొనిరని సెలవిచ్చిరి. కోశాధిపతివాగ్లూచు సంఘమునకు ౧౬౦ మంది సభ్యులున్నారనియు, వీరిలో౧౪మంది యావజ్జీవసభ్యులనియు సంఘముకడ ౩౮-వేల రూపాయలు కలవనిచెప్పిరి;

గౌ. గులామ్‌మహమ్మదుగారు, ఒక ప్రశ్నకు జవాబిచ్చుచు ప్రభుత్వమువారు నర్సులయొక్క జీతములను హెచ్చించు విషయము సానుభూతితో ఆలోచింతురనియు, మంచికులమందుపుట్టిన విద్యావంతులగు స్త్రీలు ఈ వృత్తియందు ప్రవేశించవలయుననియు, హెచ్చరించిరి. హైదరాబాదు నగరపు ధనికవర్గమువారు ఉదారముగా విరాళములిచ్చి ఈ సంఘమునకు సాయపడుదురని శ్రీవారు ఆశించిరి.

సగోత్ర వివాహముల శాసనపు యత్నము విరమించబడింది

గోవిందదేశ్ముఖ్ గారు సగోత్రులను సమానపు వరులను వివాహమాడుటకు హిందూ ధర్మమందు గల ఆటంకమును తొలగించి అట్టి వివాహములు హిందూ వివాహములుగా చెల్లునట్లు చేయుటకు డాక్టర్ గోవిందదేశ్ముఖ్ గారు కేంద్రపు అసెంబ్లీ ఇదివరలో ప్రవేశపెట్టియుండిన చిత్తు శాసనముపై ప్రజాభిప్రాయము సంపాదించబడి యుండెను. ఆయభిప్రాయములలో ౧౧౦ ఆ శాసనమునకు అనుకూలములు, ౫౪ ప్రతికూలములు. ఈశాసనమును సెలెక్టుకమిటీవిచారణకుపంపవలెనని నవంబరుగా తేదిన అసెంబ్లీలో దేశ్ముఖ్ గారు ప్రతిపాదించిరి. దానికి సభ్యులలో కొందరు అనుకూలంగాను మరికొందరు ప్రతికూలంగాను అభిప్రాయములిచ్చినతర్వాత ప్రభుత్వపక్షమున లామెంబరు అగు సర్ అశోకరాయ్‌గారు వివాహానికి సంబంధించిన అన్నివిషయములు రావుకమిటీవారు తయారు చేయుచున్న శాసనములో రాగలవు. కాబట్టి ప్రత్యేకముగ ఈశాసనమునుచేయు ప్రయత్నము మానవలెననిరి. ఈ రావుకమిటీ రుజేసే చిత్తు శాసనమును మళ్లీ రాబోవు అసెంబ్లీ సమావేశములోగా తానుప్రవేశపెట్టగలనని అశోకరాయ్‌గారనిరి. అందుపై దేశ్ముఖ్ గారు తమ చిత్తుశాసనమును వదలుకొనినట్లు ప్రకటించిరి ——!

జయప్రకాశ్ గారిపై కఠినవిధానముపై మొఱ

నవంబరుగ తేదిన క్రొత్తఢిల్లీలో కేంద్రశాసనసభయగు అసెంబ్లీలో జయప్రకాశనారాయణ గారినిగూర్చియు, వారినివిడిపించబోయి అరెస్టు అయిన బారిస్టర్ పర్దివాలాగారినిగూర్చియు రెండు అడ్జర్నమెంటు ప్రతిపాదనలను గోవిందదేశ్ముఖు గారు ప్రతిపాదించదలచిరి- బారిస్టర్ పర్దివాలా గారిఅరెస్టు ఇండియాప్రభుత్వముకారిఆజ్ఞపై జరుగలేదని, ఇండియాప్రభుత్వపు హోంమంత్రి సర్ రెజినాల్డుమాక్స్వెల్ గారు చెప్పిరి- అందుపై సభాధ్యక్షుడు పర్దివాలాగారిని గురించిన అడ్జర్నమెంటు ప్రతిపాదనను ప్రవేశపెట్ట నిరాకరించెను-

రెండవఅడ్జర్నమెంటుప్రతిపాదనలో దేశ్ముఖ్ గారు జయప్రకాశు నారాయణగారిని అమానుషముగ బాధించుచున్నట్లు తెలిపిరి-ఏమిటా బాధలు అని అధ్యక్షులవారు అడుగగా దేశ్ముఖుగారు జయప్రకాశుగారిని మంచుగడ్డపై కూర్చుండబెట్టిరనియు, వీపులేనికుర్చీపై కూర్చుండబెట్టిరనియు, నిద్రపోనీయరైరనియు, సరిగా భోజనము పెట్టలేదనియుచెప్పిరి; ఇదినిజమని తనకు తెలియుననిరి- ఈవిషయము పంజాబుశాసనసభవారి చర్చలోనున్నదనియు, జయప్రకాశుగారిని ఇండియా ప్రభుత్వమువారు అరెస్టుచేయించలేదనియు కారణము లనుచెప్పుచు అసెంబ్లీ అధ్యక్షులవారు ఆ రెండవ అడ్జర్నమెంటు ప్రతిపాదనకుకూడ అనుమతి చరిరి- ——

Printed and Published by [illegible] Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.